# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 22.10.2018.**

## ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు నిందితుల అరెస్ట్

### *వీరి వద్ద నుండి రెండు నేరాల్లో రూ.3.24 లక్షల చోరీ సొత్తు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్‌జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు బస్సులలో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.22.10.2018న మాచవరం పోలీసులకు అందిన సమాచారం మేరకు గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి రాజగోపాలాచారి వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని మరియు మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి నిమ్మతోట పరిసర ప్రాంతంలో మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఇద్దరు నిందితులు వేరు వేరుగా ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వీరిని అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి 122 గ్రాముల బంగారు ఆభరణాలు, చేతి గడియారం మొత్తం సుమారు రూ.3.24 లక్షల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నత్తా సుధాకుమార్ :**

విజయవాడ గిరిపురానికి చెందిన నత్తా సుధాకుమార్ (38) గతంలో పెయింట్ పనులు చేసేవాడు. చెడు వ్యసనాలకు బానిసైన నిందితుడు సులబంగా డబ్బు సంపాదించా జాల్సాలు చేయాలనుకుని మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి గిరిపురం వద్ద ఒక ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న బంగారు అభరణాలు దొంగిలించడం జరిగింది. ఈ కేసులో నిందితుడిని రాజగోపాలాచారి వీధిలో అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి బంగారు బ్రాస్‌లెట్-1, బంగారు చెవిదిద్దులు-4, బంగారు ఉంగరాలు-4, బంగారు బాల్స్ చైన్-1, బంగారు గాజు-1 మరియు టైటాన్ వాచ్-1 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ఇంట్లో దొంగతనానికి పాల్పడిన తోట యువశివనాగరాజు :**

విజయవాడ నున్న గ్రామానికి చెందిన తోట యువశివనాగరాజు (20) ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తూ చెడు వ్యసనాలు మరియు సహవాసాలకు అలవాటుపడ్డాడు. వచ్చే ఆదాయం జల్సాలకు చాలకపోవడంతో ఏదైనా నేరం చేద్దామనుకుని గిరిపురం, నెహ్రూనగర్ తలుపులు దగ్గరగా వేసి ఉన్న ఒక ఇంట్లోకి అలికిడి లేకుండా ప్రవేశించి ఇంట్లో బీరువాల్లో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించడం జరిగింది. ఈ కేసులో ఇతన్ని మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి నిమ్మతోట సెంటర్ వద్ద అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి బంగారు బుట్టలు ఒకజత, బంగారు చైన్-1, బంగారు లాకెట్-1 బంగారు చెవిదిద్దులు ఒకజత, బంగారు ఉంగరం-1, బంగారు మాటీలు ఒకజత, బంగారు ఉంగరం-1 మరియు బంగారు చెవి రింగులు-2 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

జరిగిన రెండు దొంగతనాలపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 122 గ్రాముల బంగారు ఆభరణాలు, చేతి గడియారం మొత్తం కలిపి సుమారు రూ.3.24 లక్షల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--